అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
గురువారం 20, ఫిబ్రవరి 2025 | సంపుటి :02 | సంచిక :12 | పేజీలు :04

## 23న టీపీసీసీ కార్యవర్గం భేటీ

- హాజరుకానున్న సీఎం, డిప్యూటీ సీఎం
- ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్

03

## నిందితులు ఐదుగురు !

- పోలీసుల ఎదుట నిన్న ఇద్దరి లొంగుబాటు!
- ఇవాళ మరొకరు సరెండర్ అయ్యారని ప్రచారం !
- పరారీలో మరో ఇద్దరు ?
- అధికారికంగా ధృవీకరించని పోలీసులు
- రాజలింగమూర్తి హత్య కేసులో దర్యాప్తు వేగవంతం

04

# పొలిటికల్ మర్డర్ !

రాజ లింగమూర్తి హత్యపై రాజకీయ దుమారం

02

- తీవ్రంగా స్పందించిన తెలంగాణ ప్రభుత్వం
- మర్డర్‌కు గల కారణాలపై సీఎంవో ఆరా..
- నిఘా వర్గాల నుంచి సమాచారం సేకరణ
- సీబీసీఐడీతో విచారణ !
- పోలీసుల అదుపులో పలువురు నిందితులు
- రమణారెడ్డే హత్య చేయించిండు
- మంత్రి కోమటిరెడ్డి హాట్ కామెంట్స్
- తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర
- ఏ విచారణకైనా సిద్ధం అంటూ సవాల్
- హత్యా రాజకీయాలను సహించను
- దోషులు ఎంత పెద్దోళ్లైనా వదిలిపెట్టొద్దు
- ఎమ్మెల్యే సత్యనారాయణరావు వార్నింగ్
- భూపాలపల్లిలో హైటెన్షన్..

జయశంకర్ భూపాలపల్లిలో సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి దారుణ హత్య రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు వ్యవహారంపై కోర్టులో న్యాయపోరాటం చేస్తున్న రాజలింగమూర్తిని నరికి చంపేయడం రాజకీయంగానూ దుమారం రేపుతోంది. రాజలింగమూర్తి మర్డర్‌కు భూ వివాదాలే ప్రధాన కారణమని మొదట భావించినప్పటికీ రాజకీయ కక్ష కోణం ఉందనే అనుమానాలు బలపడుతున్నాయి. మరోపక్క రాజలింగమూర్తి హత్యను తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు తదితరులపై న్యాయ పోరాటం చేస్తున్న రాజలింగమూర్తి హత్యకు గురవడంతో ఈ ఘటనపై తెలంగాణ సీఎంవో ఆరా తీసింది. మర్డర్‌కు గల కారణాలపై నిఘా వర్గాల నుంచి సమాచారం కోరింది. కీలక వివరాలను అధికారులు సేకరించారు. మేడిగడ్డ బ్యారేజీలో అవకతవకలు జరిగాయని రాజలింగమూర్తి కోర్టులో పిటిషన్ వేయగా ఈ కేసు వాదిస్తున్న లాయర్ ఆరు నెలల క్రితం మృతి చెందగా, నిన్న రాజలింగమూర్తి హత్యకు గురవడంతో ఈ కేసును సీబీసీఐడీకి అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, నాగవెల్లి రాజలింగమూర్తి మృతదేహానికి ఉద్రిక్తతల మధ్యే పోలీసులు పోస్టుమార్టం పూర్తిచేశారు. బంధుమిత్రుల కడసారి వీడ్కోలు మధ్య బాంబుల గడ్డలోని సొంత భూమిలో అంతిమ సంస్కారం జరిపారు. - అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

## లంచగొండ్లు దొరికిండ్రు..

- రూ. 1 లక్ష తీసుకుంటూ టీఎస్ సీసీడీసీఎల్..
- రూ. 30 వేలు పుచ్చుకుంటూ వ్యవసాయ అధికారి..
- అవినీతి నిరోధక శాఖ వలలో అవినీతి ఆఫీసర్లు
- హైదరాబాద్, భద్రాద్రి జిల్లాలో ఏసీబీ రైడ్స్

03

## ఓరుగల్లుకు బ్రహ్మానందం

- నిట్‌లో జరిగే వేడుకలకు హాజరు
- స్ప్రింగ్ స్ప్రీ 2025కు ఏర్పాట్లు

03

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

## స్వర్ణకార కుటుంబానికి ఆర్థిక సహాయం..

### నిత్యావసర వస్తువులు ఇచ్చిన పూర్ణ చారి..

అక్షర దర్బార్, పరకాల : స్వర్ణకార సంఘ సభ్యుడైన చిట్టి మల్ల వెంకన్న కుమారుడు గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో అకాల మరణం చెందగా బిజెపి ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణ చారి, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వంగల కోటేశ్వర్, మాజీ అధ్యక్షుడు గుగ్గిళ్ళ రాజు, స్వర్ణకార సభ్యులు, పొడిశెట్టి రామన్న, శివారపు రాజు, కందుకూరు శ్రవణ్, మోహన్, సతీష్, విజయ్, సతీష్, సూర్య ప్రకాష్, సిద్దు వారికి బియ్యము, సరుకులు స్వర్ణకార సంఘం తరఫున ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

## జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా లక్ష్మి

అక్షర దర్బార్, మహబూబాబాద్ : బయ్యారం మండల కేంద్రానికి చెందిన కొండపల్లి లక్ష్మి మహిళా కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షురాలిగా నియామకమయ్యారు. గురువారం హైదరాబాద్ లో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ.. తనకు పదవీ బాధ్యతలు కల్పించిన జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నునావత్ రాధ, జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపీ పోరిక బలరాంనాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## కురవి వీరభద్రస్వామిని దర్శించుకున్న సినీ హీరో గోపీచంద్

అక్షర దర్బార్, మహబూబాబాద్ : కురవి మండలం లో గురువారం రోజున కురవి వీర భద్రస్వామి ని ధర్సించుకున్న సినీ హీరో గోపిచంద్ ఈ సందర్భంగా గోపి చంద్ మాట్లాడుతూ కురవి లో వీరభద్రస్వామిని దర్శించుకోవడం చాలా ఆనందం గా ఉందని అన్నారు. అనంతరం ఆలయ ఈవో శివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను హీరో గోపీచంద్ కు అందజేశారు. కార్యక్రమంలో ఈవో ధర్మకర్త చిన్నం గణేష్ పాల్గొన్నారు.

రాజలింగమూర్తి మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గండ్ర

# పొలిటికల్ మర్డర్?

- రాజలింగమూర్తి హత్యపై రాజకీయ దుమారం
- తీవ్రంగా స్పందించిన తెలంగాణ ప్రభుత్వం
- మర్డర్‌కు గల కారణాలపై సీఎంవో ఆరా..
- నిఘా వర్గాల నుంచి సమాచారం సేకరణ
- సీబీసీఐడీతో విచారణ !
- పోలీసుల అదుపులో పలువురు నిందితులు
- రమణారెడ్డే హత్య చేయించిండు
- మంత్రి కోమటిరెడ్డి హాట్ కామెంట్స్
- తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర
- ఏ విచారణకైనా సిద్ధం అంటూ సవాల్
- హత్యా రాజకీయాలను సహించను
- దోషులు ఎంత పెద్దోళ్లైనా వదిలిపెట్టొద్దు
- ఎమ్మెల్యే సత్యనారాయణరావు వార్నింగ్
- భూపాలపల్లిలో హైటెన్షన్..

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: జయశంకర్ భూపాలపల్లిలో సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి దారుణ హత్య రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు వ్యవహారంపై కోర్టులో న్యాయపోరాటం చేస్తున్న రాజలింగమూర్తిని నరికి చంపేయడం రాజకీయంగానూ దుమారం రేపుతోంది. రాజలింగమూర్తి మర్డర్‌కు భూ వివాదాలే ప్రధాన కారణమని మొదట భావించినప్పటికీ రాజకీయ కక్ష కోణం ఉందనే అనుమానాలు బలపడుతున్నాయి. మరోపక్క రాజలింగమూర్తి హత్యను తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు తదితరులపై న్యాయ పోరాటం చేస్తున్న రాజలింగమూర్తి హత్యకు గురవడంతో ఈ ఘటనపై తెలంగాణ సీఎంవో ఆరా తీసింది. మర్డర్‌కు గల కారణాలపై నిఘా వర్గాల నుంచి సమాచారం కోరింది. కీలక వివరాలను అధికారులు సేకరించారు. మేడిగడ్డ బ్యారేజీలో అవకతవకలు జరిగాయని రాజలింగమూర్తి కోర్టులో పిటిషన్ వేయగా ఈ కేసు వాదిస్తున్న లాయర్ ఆరు నెలల క్రితం మృతి చెందగా, నిన్న రాజలింగమూర్తి హత్యకు గురవడంతో ఈ కేసును సీబీసీఐడీకి అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, నాగవెల్లి రాజలింగమూర్తి మృతదేహానికి ఉద్రిక్తతల మధ్యే పోలీసులు పోస్టుమార్టం పూర్తిచేశారు. బంధు, మిత్రుల కడసారి వీడ్కోలు మధ్య బాంబుల గడ్డలోని సొంత భూమిలో అంతిమ సంస్కారం జరిపారు.

### రమణారెడ్డే హత్య చేయించిండు : మృతుడి భార్య

కాళేశ్వరం అవకతవకల వ్యవహారంలో రాజలింగమూర్తి కేసు గెలిస్తే తమ ఆటలు సాగవనే తన భర్తను హత్య చేశారని మృతుడి భార్య, మాజీ వార్డు కౌన్సిలర్ సరళతో పాటు కుటుంబ సభ్యులు ఆరోపించారు. కేటీఆర్ అండతో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆయన అనుచరులు కలిసి ఈ హత్య చేశారని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్ కేసులో రూ. 10 లక్షలు తీసుకొని వెనక్కి తగ్గాలని గండ్ర వెంకట రమణారెడ్డి బెదిరిస్తున్నాడని రాజలింగమూర్తి తనతో చెప్పాడని సరళ వెల్లడించారు. అయితే తాను ఎవరి సొమ్ము తినలేదు, అన్యాయంపై పోరాటం చేస్తున్నానని తన భర్త చెప్పేవాడని వివరించారు. హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజలింగం కుటుంబ సభ్యులు ఐదుగురిపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలువురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు తెలిపారు. హత్యతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్న వాళ్లు ఎంతటి వారైనే వదిలి పెట్టమని, త్వరలోనే నిందితులను అరెస్ట్ చేస్తామని ఆయన పేర్కొన్నారు.

### ప్రశ్నిస్తే హత్య చేస్తారా?: కోమటిరెడ్డి ఫైర్

రాజలింగమూర్తి దారుణ హత్యపై మంత్రి కోమటిరెడ్డి వెంకటర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ దోపిడీని ప్రశ్నించినందుకే రాజలింగమూర్తిని దారుణంగా హత్యచేశారన్నారు. ఈ హత్య వెనుక మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి హస్తం ఉందని, ఆయనే కిరాయి గూండాలతో మర్డర్ చేయించారని ఆరోపించారు. కిరాయి హత్యలు చేయించడం తప్ప కేసీఆర్‌తో ఏది కాదని అన్నారు. కాళేశ్వరం ఇష్యూలో కేసీఆర్‌కు శిక్ష పడుతుందని కేటీఆర్ ఆదేశాలతోనే రమణారెడ్డి తన భర్తను హత్య చేయించాడని రాజలింగమూర్తి భార్య ఆరోపిస్తుంటే మాజీ ఎమ్మెల్యేను పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా హరీష్ రావు ప్రెస్ మీట్ పెట్టి కృష్ణ వాటర్ అంటూ డైవర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. హరీష్ రావు .. నువ్వు మనిషివేనా? నీకు మానవత్వం ఉందా? అంటూ ఫైర్ అయ్యారు. రాజలింగమూర్తి హత్యలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, గండ్ర వెంకట రమణారెడ్డి పాత్ర ఉందని ఆరోపించారు. సీబీ సీఐడీ విచారణ చేసి 24 గంటల్లోనే నిందితులను అరెస్టు చేయాలని, ఫాస్ట్ హైకోర్టు ఏర్పాటు చేసి వెంటనే శిక్ష వేయాలని మంత్రి కోరారు. హత్యను సీఎం రేవంత్ రెడ్డి కూడా సీరియస్‌గా తీసుకున్నారని కోమటిరెడ్డి చెప్పారు.

రోదిస్తున్న కుటుంబ సభ్యులు

రాస్తారోకో చేస్తున్న కుటుంబ సభ్యులు

### హత్యా రాజకీయాలు సహించను : ఎమ్మెల్యే సత్యనారాయణరావు

ప్రశాంతంగా ఉన్న భూపాలపల్లిలో హత్యా రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హెచ్చరించారు. 15వ వార్డు కౌన్సిలర్ భర్త రాజలింగమూర్తి మర్డర్ ను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. హత్య వెనుక ఎవరున్నా వదిలిపెట్టేది లేదన్నారు. పూర్తి స్థాయి విచారణ జరిపి అసలు దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై రాజలింగం పోరాడుతున్నారని, సుపారీ ముఠా హత్యకు పాల్పడి ఉండొచ్చనే అనుమానాలు ఉన్నాయన్నారు. విచారణలో సుపారీ ముఠా వెనుక ఉన్న అసలు వ్యక్తుల బండారం బయటపడుతుందన్నారు. పోలీసులు సమగ్ర విచారణ చేసి, త్వరగా దోషులను గుర్తించి శిక్షపడేలా చూడాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే చట్టపరంగా పరిష్కరించుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయని, ఇలా హత్యలు చేయడం సమస్యకు పరిష్కారం కాదన్నారు. పోలీసుల విచారణలో పూర్తి వాస్తవాలు బయటకు రాకపోతే ప్రభుత్వం నుండి సీబీసీఐడీతో విచారణ చేయిస్తామని గండ్ర తెలిపారు. సీబీ సీఐడీ విచారణ చేస్తేనే అన్ని విషయాలు బయటకు వస్తాయని గండ్ర అన్నారు.

### ఏ విచారణకైనా రెడీ : మాజీ ఎమ్మెల్యే గండ్ర

రాజ లింగమూర్తి హత్యతో బీఆర్ఎస్ పార్టీకి గానీ తనకు గానీ ఎలాంటి సంబంధం లేదని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఎప్పుడూ హత్యా రాజకీయాలను ప్రోత్సహించదన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గండ్ర మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. సోషల్ మీడియాలోనూ దుష్ప్రచారం చేస్తుండటం బాధాకరమన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే బీఆర్ఎస్, కేసీఆర్, హరీష్ రావుతో పాటు తనపై హత్య నెపం నెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ హత్యపై సీబీ సీఐడీ, సీబీఐ విచారణ చేసుకున్నా తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన స్పష్టంచేశారు.

# లంచగొండ్లు దొరికిండ్రు..

- రూ. 1 లక్ష తీసుకుంటూ టీఎస్ సీసీడీసీఎల్..
- రూ. 30 వేలు పుచ్చుకుంటూ వ్యవసాయ అధికారి..
- అవినీతి నిరోధక శాఖ వలలో అవినీతి ఆఫీసర్లు
- హైదరాబాద్, భద్రాద్రి జిల్లాలో ఏసీబీ రైడ్స్

లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన అధికారి

అక్షరదర్బార్, వరంగల్ : రాష్ట్రంలో ఏసీబీ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. పంచాయతీ కార్యదర్శి మొదలు తహసీల్దార్, ఎస్సై, సీఐ, ఏఈలు, ఏఈఈల వరకు అన్ని విభాగాల ఉద్యోగులు ఏసీబీ వలకు చిక్కుతున్నారు. అయినప్పటికీ ఇతర ఉద్యోగులు తమ తీరు మార్చుకోవడం లేదు. పైసలిస్తేనే ఫైలు కదులుతుందని, అడిగినంత ముట్టచెప్పకపోతే పని కాదని ముఖం మీదే ఖరాఖండిగా చెప్తున్నారు. దీంతో విసిగిపోయిన బాధితులు ఏసీబీ అధికారులకు సమాచారం ఇస్తూ అవినీతి అధికారుల ఆట కట్టిస్తున్నారు. తాజాగా గురువారం ఇద్దరు లంచగొండి ఆఫీసర్లు ఏసీబీకి పట్టుబడటం కలకలంరేపింది.

**హైదరాబాదులో..**

లంచాలకు అలవాటు పడిన ఓ ప్రభుత్వ ఉద్యోగి గురువారం ఏసీబీ వలకు చిక్కాడు. ఓ ఫిర్యాదుదారుడికి సంబంధించి రూ. 33 లక్షల బిల్లును ప్రాసెస్ చేయడానికి ఏకంగా 1.33 లక్షలు డిమాండ్ చేశాడు. అందులో భాగంగా లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బొప్పూరి ఆనంద్ కుమార్ ఏసీబీ అధికారులకు రెడ్హ్యాండెడ్గా చిక్కాడు. దీంతో ఆయన్ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. ఒకేసారి పెద్ద మొత్తంలో లంచం తీసుకుంటూ ఆనంద్ కుమార్ పట్టుబడటంతో అధికారులు అవాక్కయ్యారు.

**భద్రాద్రి జిల్లాలో ఏవో..**

ఓ రైతు పత్తి అమ్ముకునేందుకు కూపన్ ఇవ్వడానికి రూ. 30 వేలు లంచం డిమాండ్ చేసిన వ్యవసాయ శాఖ అధికారి సాయి శంతన్కుమార్ను ఏసీబీ అధికారులు గురువారం పట్టుకున్నారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో చోటుచేసుకుంది. పత్తి అమ్మకం విషయంలో లంచం డిమాండ్ చేసిన వ్యవసాయశాఖ అధికారిని అవినీతి నిరోధక శాఖ అధికారులు వలపన్ని పట్టుకోవడం చర్చనీయాంశమైంది.

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

## ఇద్దరు దొంగల అరెస్ట్

**240 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం**

అక్షరదర్బార్, హన్మకొండ : ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసి వారి నుంచి రూ. 17 లక్షల విలువ గల సుమారు 240 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు మడికొండ పోలీసులు తెలిపారు. మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని అయోధ్యపురం రైల్వే గేట్ వద్ద మడికొండ పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా సంచరించారు. వివరాలు అడగడంతో పొంతనలేని సమాధానాలు చెప్పడంతో తనిఖీలు చేశారు. ఇద్దరి వద్ద రెండు కవర్లలో బంగారు గుర్తించి వెంటనే అదుపులోకి తీసుకొని విచారించారు. ఈనెల 12న రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ కాలనీ, కడిపికొండలో నివాసం ఉంటున్న కోట శ్రీనివాస్ ఇంట్లో నుండి దొంగిలించినట్లు తెలిపారు. సుమారు 240 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ. 17 లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితులిద్దరు బానోత్ ఉదయ్, బిర్రు ప్రణీత్ ను అరెస్ట్ చేసి రిమాండ్కు పంపారు. దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన కాజీపేట ఏసీపీ తిరుమల్, కాజీపేట ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, మడికొండ ఇన్స్పెక్టర్ కిషన్, ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, కమలాపూర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణతోపాటు వంగర ఎస్సై దివ్య, మడికొండ ఎస్సై రాజ్ కుమార్ ను సెంట్రల్ జోన్ డీసీపీ సలీమా అభినందించారు.

## గంజాయి నియంత్రణకు పకడ్బందీగా చర్యలు

- మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

అక్షర దర్బార్, మహబూబాబాద్ : జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాల నియంత్రణకు పోలీసులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అద్వైత్ కుమార్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో గంజాయి నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాపోయారు. గంజాయి నియంత్రణలో అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి పరిశీలనలో ఉండాలని అధికారులను ఆదేశించారు.

## లక్షలు వెచ్చించారు.. లక్షణంగా వదిలేశారు

- తొర్రూరులో నిరుపయోగంగా ట్రాఫిక్ సిగ్నల్స్
- వాహనదారులకు తప్పని తిప్పలు

అక్షర దర్బార్, తొర్రూరు : తొర్రూరులో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ మూనాళ్ళ ముచ్చటగానే మిగిలిపోయాయి. పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో కంట్రోల్ రూంతో పాటు సిగ్నల్స్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ పోలీసులతో హడావుడి చేసి వదిలేశారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి వాటిని నిరుపయోగంగా ఉంచడంతో పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి మంగళవారం పట్టణంలో పశువుల సంత, కూరగాయల మార్కెట్ ఉండడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పట్టణ కేంద్రానికి వస్తూ పోతుంటారు. ఈ నేపథ్యంలో సాయంత్రం వేళ బస్టాండ్ ఆవరణతో పాటు అన్నారం రోడ్డు మార్గంలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు.

## ఓరుగల్లుకు బ్రహ్మానందం

- నిట్ లో జరిగే వేడుకలకు హాజరు
- స్ప్రింగ్ స్ప్రీ 2025కు ఏర్పాట్లు

అక్షరదర్బార్, కాజీపేట: కాజీపేటలోని ఎన్ఐటి ప్రతిష్ఠాత్మక వార్షిక సాంస్కృతిక మహోత్సవమైన స్ప్రింగ్స్ప్రీ 2025కు ముస్తాబవుతోంది. సంగీతం, నృత్యం, కళలు, వినోదం వంటి రంగాల్లో ప్రతిభను వెలికి తీయడానికి వేదికగా స్ప్రింగ్స్ప్రీ దక్షిణ భారతదేశంలోని ప్రముఖ కళాశాలల వార్షికోత్సవాల్లో ఒకటిగా పేరుగాంచింది. దేశవ్యాప్తంగా విద్యార్థులు, కళాకారులు, ప్రదర్శకులు పెద్ద ఎత్తున ఈ మహోత్సవానికి హాజరవుతారు. పోటీలు, వర్క్షాపులు, ప్రో-షోలు లాంటి విభిన్న కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేయనున్నాయి. సాంస్కృతిక ప్రదర్శనలు, సాహిత్య కార్యక్రమాలు, సాహసక్రీడలు, సంగీత విభావరి వంటి అనేక కార్యక్రమాలతో స్ప్రింగ్స్ప్రీ 2025 యువతలోని ప్రతిభను, సృజనాత్మకతను ప్రోత్సహించనుంది. ఈ వేడుకలకు మరింత ఉత్సాహాన్ని కలిపేందుకు పద్మశ్రీ డాక్టర్ బ్రహ్మానందం ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. బ్రహ్మానందం స్ప్రింగ్స్ప్రీ 2025 వేదికపై సందడి చేయనున్నారు.

## 23న టీపీసీసీ కార్యవర్గం భేటీ

- హాజరుకానున్న సీఎం, డిప్యూటీ సీఎం
- ఏఐసీసీ ఇన్ ఛార్జ్ గా మీనాక్షి నటరాజన్

అక్షరదర్బార్, హైదరాబాద్: ఈనెల 23న తెలంగాణ ప్రదేశ్ కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరగనుంది. టీపీసీసీ చీఫ్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఈ మీటింగ్ జరుగనుంది. ఈ భేటీలో ఏఐసీసీ ఇన్ఛార్జ్గా నూతనంగా నియామకమైన మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శులు, ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. ఈ సమావేశంలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, పీసీసీ, పీఈసీ సభ్యులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాల ఛైర్మన్లు, కార్పొరేషన్ ఛైర్మన్లు, అధికార ప్రతినిధులు పాల్గొననున్నారు. ఈ భేటీలో రాష్ట్ర, జాతీయ రాజకీయాలు, పార్టీ సంస్థాగత అంశాలపై చర్చ ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

**ప్రకటన వాయిదా..**

ఇదిలా ఉంటే.. టీపీసీసీ కార్యవర్గ ప్రకటన తాత్కాలిక వాయిదా పడినట్లు తెలుస్తోంది. రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ గా మధ్యప్రదేశ్కు చెందిన సీనియర్ నేత మీనాక్షి నటరాజన్ నియమితులైన నేపథ్యంలో ఆమె రాష్ట్రానికి వచ్చి బాధ్యతలు స్వీకరించిన తర్వాతే ఈ ప్రకటన ఉంటుందని గాంధీభవన్ వర్గాల సమాచారం. వాస్తవానికి పీసీసీ కార్యవర్గాన్ని ఇప్పటికే ప్రకటించాల్సి ఉంది. గత నెలలో కేసీ వేణుగోపాల్ హైదరాబాద్లో నిర్వహించిన సమీక్షలో వీలున్నంత త్వరగా పీసీసీ పదవులు భర్తీ చేయాలని నిర్ణయించారు. ఈనెల మొదటి వారంలో జరిగిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశంలో కూడా రెండుమూడు రోజుల్లో కార్యవర్గాన్ని ప్రకటిస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. అయితే, ఈ జాబితా ఖరారవుతున్న సమయంలోనే రాష్ట్ర పార్టీ ఇన్చార్జ్ మార్పటంతో జాబితా ప్రకటనను వాయిదా వేశారని తెలుస్తోంది.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలి

- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మాట్లాడుతున్న వరంగల్ కలెక్టర్ సత్యశారద

అక్షరదర్బార్, వరంగల్: జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, దీనిపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గురువారం అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ రవీందర్ తో కలిసి మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో మత్తు పదార్థాల నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లాలోని 16 పీఎం శ్రీ ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికలు రచించాలని, అవగాహన, చైతన్యం కల్పించడం వల్ల సమాజంలో మార్పును తీసుకు రావచ్చునని అన్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల్లో మత్తు పదార్థాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు గురించి, ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదయ్యాయనే వివరాలను పోలీసు, ఎక్సైజ్, టిజిఎస్ న్యాబ్, అటవీ, జీఆర్పీ పోలీసులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డీఆర్వో విజయలక్ష్మి, డీఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చందర్, ఎఫ్ ఆర్ ఓ సందీప్, నార్కోటిక్స్ డీఎస్పీ సైదులు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ అరవింద్ కుమార్, టీజీఎస్ న్యాబ్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

మాట్లాడుతున్న హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య

అక్షరదర్బార్, హనుమకొండ: జిల్లాలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి నిర్దేశించిన వివిధ పనులను గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉపాధి హామీ పథకం పనులపై ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఈఈ, డీఈ, ఏఈలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి ఇప్పటి వరకు చేపట్టిన పనులు, వాటి పురోగతి, రానున్న మార్చినాటికి సంబంధించి ఉపాధి పనుల గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. ప్రణాళిక ప్రకారం నిర్దేశిత పనులను పూర్తిచేయాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కోసం అనువైన స్థలాలను గుర్తించాలని ఆదేశించారు.

**నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏర్పాటు..**

హనుమకొండ జిల్లా దామెర మండలం ల్యాదెల్లలోని సాగునీటి పారుదల శాఖకు సంబంధించిన పాత భవనాలు ఖాళీగా ఉండటంతో అందులో మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. గురువారం ల్యాదెల్ల గ్రామంలోని సాగునీటి పారుదల శాఖ సంబంధించిన భవనాలను వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులతో కలెక్టర్ అధికారులు సమావేశమయ్యారు. మహిళా సంఘాల సభ్యులకు ఆసక్తి ఉన్న రంగాలలో పరిశ్రమలను ఏర్పాటు చేయడంతో పాటు వారికి నైపుణ్యాభివృద్ధిని సాధించే విధంగా నైపుణ్యాభివృద్ధికి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.



జూనియర్ అసిస్టెంటుకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

# యూరియా పంపిణీలో అధికారులు విఫలం

**సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి**

అక్షర దర్బార్,తొర్రూరు: రైతులకు అవసమయ్యే యూరియాను సరఫరా చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. గురువారం సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో తొర్రూరు ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన తెలిపి జూనియర్ అసిస్టెంట్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రవి మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా వరి రైతులు యూరియా అందక రోజుల కొద్దీ పడిగాపులు కాస్తుంటే వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సరికాదన్నారు. మందస్తు ప్రణాళికతో కావాల్సిన యూరియా తెప్పించడంలో విఫలమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ..యూరియా కృత్రిమ కొరతను సృష్టిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి యాకయ్య, అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన్ నాయకులు వెంకటయ్య, యాకయ్య, ఐలయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నిందితులు ఐదుగురు !

- పోలీసుల ఎదుట నిన్న ఇద్దరు, నేడు ఒకరి లొంగుబాటు !
- పరారీలో మరో ఇద్దరు ?
- ధ్రువీకరించని పోలీసులు
- రాజలింగమూర్తి హత్య కేసులో దర్యాప్తు వేగవంతం

అక్షరదర్బార్, వరంగల్: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్య కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. హత్య కేసును ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పోలీసులు నిందితులను అరెస్ట్ చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. హత్య జరిగిన వెంటనే రంగంలోకి దిగి బాధితుల నుంచి వాంగ్మూలం సేకరించి విచారణ వేగవంతం చేశారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు.. ఐదుగురిపై కేసు నమోదు చేశారు. ఈక్రమంలోనే హత్యలో మొత్తం ఐదుగురు వ్యక్తులు పాల్గొన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించినట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో ఇద్దరు నిందితులు హత్య జరిగిన రోజు బుధవారం రాత్రి పోలీసుల ఎదుట లొంగిపోయారని సమాచారం. అదే విధంగా మరో నిందితుడు ఇవ్వాళ గురువారం పోలీసుల ఎదుట లొంగిపోయాడని విస్తృతంగా ప్రచారం జరిగింది. మరో ఇద్దరు నిందితులు మాత్రం పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది.

# బాలికకు ఆర్థిక సాయం చేసిన మరిపెడ యాదవ సంఘం

ఆర్థిక సాయం అందజేస్తున్న మరిపెడ యాదవ సంఘం నాయకులు

అక్షర దర్బార్, డోర్నకల్: మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో గత కొద్ది రోజుల క్రితం మేడిద పల్లి నుండి మరిపెడకు ఆటోలో వస్తున్న సమయంలో లారీ ఎదురుగా వచ్చి ఆటోని ఢీకొనడంతో మరిపెడ బంగ్లా సెయింట్ అగస్టీన్ స్కూల్ ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని వలక సమంత యాదవ్ కు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు.ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబానికి హాస్పిటల్ ఖర్చులతో మరింత భారం ఎక్కువైంది. ఈ సంఘటన తెలుసుకున్న మరిపెడ మండల యాదవులు మరిపెడ మండల యాదవ సంఘం నుండి స్పందించి యాదవ సంఘం తరపున చిన్నారి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం గురువారం 12500 రూపాయలను ఆర్థిక సహాయం అందించడం జరిగింది.. ఇంకా మనసున్న దాతలు ఎవరైనా ముందుకొచ్చి తమకు తోచిన సహాయం చేయగలరని ఆ చిన్నారి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు రేఖ అశోక్ యాదవ్, రేఖ రమేష్ యాదవ్, కలంచెర్ల వెంకన్న యాదవ్, ఉడుగుల రాజు యాదవ్, మారబోయిన రమేష్ కాట్రాజ్ యాదవ్, మట్టిపల్లి సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం పట్టివేత

అక్షరదర్బార్, వరంగల్: డంపు చేసిన పీడీఎస్ బియ్యంను హసన్‌పర్తి పోలీసులు, టాస్క్‌ఫోర్స్ బృందం పట్టుకుంది. సుమారు రూ. 53,750 విలువైన 21.5 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గోనెల వీరయ్య, తెట్టె నాగరాజుతోపాటు స్వాధీనం చేసుకున్న సొత్తును హసన్‌పర్తి పోలీసులకు అప్పగించారు. అదేవిధంగా వంగపహాడ్‌లో అక్రమంగా తరలిస్తున్న 17.5 క్వింటాళ్ల (35 సంచులు) పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ముల్కనపల్లి రాజు, తెట్టె రవిని అదుపులోకి తీసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ వెల్లడించారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : aksharadarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915